క్లుప్తంగా

ప్రభుత్వ యంత్రాంగాన్ని పార్టీ మీటింగులకా?

ఖమ్మంమయూరిసెంటర్: సీఎం కేసీఆర్ అప్రజాస్వామికంగా రాజ్యాంగాన్ని, రాజ్యాంగ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని, ప్రభుత్వ అధికారులను, పోలీస్ యంత్రాంగాన్ని తన పార్టీ యంత్రాంగంగా మార్చుకున్నారని వక్తలు అన్నారు. గురువారం నగరంలోని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ... ప్రజాధనాన్ని, ప్రభుత్వ అధికారులను కేసీఆర్ తన పార్టీ మీటింగ్‌లకు వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల తరుపున మాట్లాడే వారిని, సమస్యలపై గళమెత్తే వారిని భయభ్రాంతులకు గురి చేసేందుకు ముందస్తు అరెస్టుల పేరుతో అదుపులోకి తీసుకోవడమనేది అణచివేసే ధోరణికి నిదర్శనమన్నారు. ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఆవునూరి మధు, బీసీ జేఏసీ చైర్మన్ కె.కృష్ణారావు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుర్ర ఉపేందర్, బహుజన జేఏసీ అధ్యక్షుడు గుంతేటి వీరభద్రం, నాయకులు ఎస్‌కె.జావీద్, సీతామహలక్ష్మీ, గిరి, బద్రునాయక్, లిక్కి కృష్ణారావు, విప్లవకుమార్, తుళ్లూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ కన్వీనర్‌గా మదార్



మదార్‌కు నియామకపత్రం ఇస్తున్న లక్కినేని

ఖమ్మంమయూరిసెంటర్: వైఎస్సార్‌టీపీ పాలేరు నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్‌గా షేక్ మదార్ సాహెబ్ నియమితులయ్యారు. ఆయనకు గురువారం ఖమ్మంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడారు. పార్టీ అభివృద్ధి, పటిష్టత కోసం కృషి చేయాలని సూచించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలస్యం రవితో పాటు నాయకులు డాక్టర్ మద్దెల ప్రసాదరావు, రాంబాబు నాయక్, యాకలక్ష్మి, వాలూరి సత్యనారాయణ, ఎండపల్లి వెంకయ్య, బానోతు వీరునాయక్, వేటుకూరి ధర్మేంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీడీ చార్జీలు యజమానులే చెల్లించాలి

నేలకొండపల్లి: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి నిబంధనల మేరకు వినియోగదారులు ఏసీడీ చార్జీలను ఇంటి యజమానులే చెల్లించాలని నేలకొండపల్లి టీఎస్ఎన్‌పీడీసీఎల్ ఏఈ కె.రామారావు తెలిపారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులు ఒక సంవత్సరంలో వాడుకున్న యూనిట్ల సరాసరి నెలకు లెక్కించి అదనపు వినియోగ డిపాజిట్లు (ఏసీడీ) విధిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏసీడీ అనేది డిపాజిట్ రూపంలో ఉంటుందని, అందువల్ల గృహ యజమానులే చెల్లించాలని తెలిపారు. ఏదైనా సందేహం ఉంటే కరెంట్ బిల్లు చెల్లింపు కేంద్రం కు వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

నగరంలో సినిమాలు

తిరుమల	వాల్తేరు వీరయ్య, ధమాకా
వినోద	వారసుడు
సాయిరాం	వీరసింహారెడ్డి
ఆదిత్య	తెగింపు
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	వాల్తేరు వీరయ్య

\- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	2
వంకాయ	30		10
బెండకాయ	66	పాలకూర	3
పచ్చిమిర్చి	36		10
కాకర	30	చుక్కకూర	2
బీర	40		10
దొండ	40	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	78	గోంగూర	2
గోరుచిక్కుడు	50		10
క్యాబేజీ	16	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	20		20
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	64		30
క్యారెట్	26	పుదీన	1
బీన్స్	46		20
క్యాప్సికం	56	-ఖమ్మం వ్యవసాయం	

పంచాయతీలకు మహర్దశ..!

- నేలకొండపల్లి, ఏదులాపురం, పెద్దతండాలకు రూ.10 కోట్లు...
- జీపీలకు రూ.10 లక్షల చొప్పున నిధులు
- సంతోషం వ్యక్తం చేస్తున్న సర్పంచ్‌లు, ప్రజలు



ఎమ్మెల్యే కందాలకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏదులాపురం గ్రామస్తులు



నేలకొండపల్లిలో కేసీఆర్, ఉపేందర్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం

ఖమ్మంరూరల్/నేలకొండపల్లి: గ్రామ పంచాయతీలకు ఎట్టకేలకు మహర్దశ పట్టింది. సీఎం కేసీఆర్ జిల్లా పర్యటన సందర్భంగా పంచాయతీలకు వరాలు కురిపించారు. మేజర్ పంచాయతీలకు రూ.10 కోట్లు, పంచాయతీలకు రూ.10 లక్షల నిధులు కేటాయిస్తున్నట్టు కేసీఆర్ ప్రకటించడంతో గ్రామాల్లో సంబురాలు నిర్వహిస్తున్నారు. చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహిస్తున్నారు. నిధులు కేటాయిస్తున్నట్టు ప్రకటించటంతో ఆయా పంచాయతీల్లో నిధులకు తగ్గట్టుగా కార్యచరణకు కసరత్తు చేస్తున్నారు. పాలేరు నియోజకవర్గంలో నేలకొండపల్లి, ఏదులాపురం, పెద్దతండా మేజర్ పంచాయతీలకు రూ.10 కోట్లు, 126 గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున కేటాయించారు.

36 పంచాయతీలకు భవనాలు మంజూరు..

ఇటీవల కాలంలోనే గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలకు నిధులు మంజూరు చేశారు. పాలేరు నియోజకవర్గంలో 36 గ్రామపంచాయతీలకు రూ.20 లక్షల చొప్పున పక్కా భవనాలకు నిధులు మంజూరు చేశారు. తాజాగా నిధులు కేటాయించటంపై సంతోషం ను వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు నేలకొండపల్లిలో మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. ప్రతీ పంచాయతీలో సర్పంచ్‌లు సంబురాలు నిర్వహించారు. ఏదులాపురం పంచాయతీ ప్రజలు, పార్టీ నాయకులు ఎమ్మెల్యే ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధికి కార్యచరణ ప్రణాళికలు సిద్ధం....

సీఎం కేసీఆర్ ప్రకటించిన నిధుల వరదతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆయా పంచాయతీ పాలకులు కార్యచరణ ప్రణాళికలను రూపొందించేందుకు కసరత్తు ప్రారంభించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీలో 14 వార్డులను అభివృద్ధి చేసేందుకు వార్డు సభ్యులతో సర్పంచ్ రాయపూడి నవీన్ సమీక్ష నిర్వహిస్తున్నారు. నిధులు కేటాయింపుపై సంతోషం వ్యక్తం చేస్తున్నా నిధులు మంజూరు త్వరగా వస్తే పనులు శరవేగంగా చేపట్టేందుకు చర్యలు తీసుకునేందుకు పాలకులు సిద్ధంగా ఉన్నారు.

అభివృద్ధి పనులకు వినియోగిస్తాం



ప్రభుత్వం నిధులు కేటాయింపు చాలా సంతోషం, నిధులు మంజూరు కాగానే పాలకవర్గం సభ్యులతో చర్చించి ప్రజలకు అత్యవసరమైన పనులను గుర్తించి అభివృద్ధి పనులు చేపడతాం. మేజర్ పంచాయతీ అభివృద్ధికి నిధులు కేటాయింపు అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తుంది.

\- రాయపూడి నవీన్, సర్పంచ్, నేలకొండపల్లి

కేటాయింపులు కాదు.. నిధులు మంజూరు చేయాలి



ప్రభుత్వం నిధులు కేటాయింపుతో చేతులు దులుపుకోకూడదు. వెంటనే నిధులను మంజూరు చేయాలి. అదే విధంగా కేంద్రం నిధులు మళ్లించిన వాటిని వెంటనే పంచాయతీలకు జమ చేయాలి. నిధులు లేకుండా అభివృద్ధి పనులు ఎలా సాధ్యమవుతుంది. ప్రభుత్వం ఆలోచించాలి.

\- నున్నా రవికుమార్, మోటాపురం

పంచాయతీల బలోపేతం లక్ష్యం



పంచాయతీల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుంది. పంచాయతీలకు రూ.10 లక్షలు, మేజర్ పంచాయతీలకు రూ.10 కోట్లు నిధులు, పంచాయతీలకు పక్కా భవనాలకు నిధులు మంజూరు చేయడంలాంటితో పంచాయతీలకు మహర్దశ పట్టనుంది. సర్పంచ్‌లు ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

\- గండు సతీష్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు, నేలకొండపల్లి

దేశవ్యాప్తంగా తెలంగాణ పథకాలు

- సభను విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు
- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను దేశవ్యాప్తంగా విస్తరించేందుకు భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) అడుగులు వేస్తోందని ఆ పార్టీ ప్రజాప్రతినిధులు అన్నారు. ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ తొలి సభ విజయవంతమైన నేపథ్యాన వీడీవోస్ కాలనీలోని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ, సుడా, మార్కెట్ చైర్మన్లు కూరాకుల నాగభూషణం, విజయ్, లక్ష్మీప్రసన్న, కార్పొరేటర్ కమర్తపు మురళి, టీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు ఆర్‌జేసీ.కృష్ణ మాట్లాడారు. ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ సభపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు. మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, హరీశ్‌రావు నేతృత్వాన సభ విజయవంతమైందని తెలిపారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి మేరకు నయాబజార్‌లోని మున్నేరుపై తీగల వంతెన నిర్మాణానికి రూ.180 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన ఉత్తర్వులు జారీ చేయడంపై బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు రాపర్తి శరత్, జ్యోతిరెడ్డి, నాయకులు తోట రామారావు, పొన్నం వెంకటేశ్వర్లు, శంషుద్దీన్, ఆశ్రిఫ్, కిషోర్ బాబు, పాల్వంచ కృష్ణ, ఇస్సాక్, షకీనా, భాస్కర్‌రావు, శోభారాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

'న్యూ ఇరా'లో క్రీడా మహోత్సవాలు



పోటీలు ప్రారంభిస్తున్న మేనేజర్ వరప్రసాద్, విద్యాసంస్థల బాధ్యులు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని న్యూ ఇరా పాఠశాలలో ఇంట్రామ్యూరల్ వార్షిక క్రీడా మహోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ(ఎంఎస్‌ఎంఈ) బ్రాంచ్ చీఫ్ మేనేజర్ జి.వరప్రసాద్, న్యూ ఇరా విద్యాసంస్థల చైర్మన్ ఐవి రమణారావు, డైరెక్టర్ పి. భూమేశ్వరరావులు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భరత్‌కుమార్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

తిరుమలాయపాలెం: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని పిండిప్రోలులో పీడీఎస్‌యూ, పీవైఎల్, పీఓడబ్ల్యూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి కమ్మకోమటి నాగేశ్వరరావు, మధు, గోకినపల్లి బోసు, రాయల రాజా, గురుమూర్తి, శ్రీకాంత్, కార్తిక్ నాయకులు పాల్గొన్నారు.

తాత మధుకు సన్మానం



సన్మానిస్తున్న యువజన విభాగం నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతం కావడంపై పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధును యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య శాలువాతో సత్కరించారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో యువజన విభాగం ఆధ్వర్యంలో తాత మధును సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, పార్టీ జిల్లా నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, బలుసు మురళీకృష్ణ, పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కమర్తపు మురళి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

తిరుమలాయపాలెం: మండలంలోని తిప్పారెడ్డిగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పరిధిలో మరమ్మతుల దృష్ట్యా శుక్రవారం విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

అదనపు కలెక్టర్‌కు వినతి

ఖమ్మం సహకారనగర్: పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగ నోటిఫికేషన్లలో హైకోర్టు ఆర్డర్‌ను అమలు చేయాలని కోరుతూ అదనపు కలెక్టర్ ఎస్.మధుసూదన్‌కు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్ తదితరులు వినతిపత్రం సమర్పించారు. ఉపేందర్, రాజీవ్‌గాంధీ, కొండూరి హృదయ్‌కిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ తీరుతో విద్యార్థులకు నష్టం



మాట్లాడుతున్న రామకృష్ణ

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తుంటే ఖమ్మం అర్బన్ ఎంఈఓ మాత్రం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు మద్దతుగా నిలుస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ఆరోపించారు. నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సరిగ్గా అమలుకాక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే ఎంఈఓ పట్టించుకోకపోగా, కార్యాలయంలోనూ అందుబాటులో ఉండడం లేదని తెలిపారు. ఫలితంగా విద్యార్థులకు నష్టం జరుగుతున్నందున ఎంఈఓపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్‌తో పాటు ఎస్.కే.సుభాని, ధర్మవరపు యువరాజు, సతీష్, సందీప్, పవన్, బాషా, వెంకటేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యాన రూపొందించిన క్యాలెండర్లను గురువారం ఆవిష్కరించారు. ఖమ్మంలో సంఘం అధ్యక్షుడు షేక్ హసన్ అధ్యక్షతన సంఘం వార్షికోత్సవ సమావేశంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్, వనజీవి రామయ్యతోపాటు తుంబూరు దయాకర్‌రెడ్డి తదితరులు క్యాలెండర్లను ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం వ్యవస్థాపకులు షేక్ నజీరుద్దీన్, జిల్లా గౌరవ అధ్యక్షుడు షేక్ హసన్, ప్రధాన కార్యదర్శి జానీవియాతోపాటు బాబుసాహెబ్, ఖాసిం, చాంద్ పాషా, ఆషా, సాహెబ్, అమీర్, షమీ, జానీ, అఫ్జల్, మస్తాన్‌పాషా, భరత్‌బాబు, అన్వర్, ప్రసాదరావు, వీరేందర్, నైమాసుల్తానా, శ్రీనివాసరెడ్డి, పాషా తదితరులు పాల్గొన్నారు.

కిక్కిరిసిన బస్సులు..



బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

నేలకొండపల్లి: సంక్రాంత్రి సెలవులు ముగిసిన తరువాత ఇటు విద్యార్థులు బడిబాట, ఆటు ఉద్యోగులు కార్యాలయానికి తరలివెళ్లడంతో గురువారం బస్సులు కిక్కిరిసాయి. మండల కేంద్రంలో ఆటోలు, బస్సులు ఎక్కడా చూసిన జనంతో సెంటర్ బిజీగా ఉంది. కాగా బస్సులు ఆలస్యంగా నడవటంతో ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు పడ్డారు.

ఆర్థికసాయం



కూసుమంచి: నగదు అందజేస్తున్న రవీందర్‌రెడ్డి

నేలకొండపల్లి: మండలంలోని బుద్ధారంలో ఇటీవల మృతి చెందిన కనపర్తి నరసింహారావు కుటుంబాన్ని వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిల వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్‌రెడ్డి పరామర్శించి రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి సైదులు, మండల ప్రధాన కార్యదర్శి చిట్యాల సైదాబాబు, నాయకులు ఉపేందర్, కాశీబ్రహ్మం, జిడుగు గోపి, చంటి, ఉదయ్‌కుమార్, నాగేశ్వరరావు, చంద్రయ్య, జోగిరెడ్డి, కె.సైదులు, మీరా, సాయిలు, గోపి తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి: మండలంలోని ముత్యాలగూడెం గ్రామానికి చెందిన తాటికొండ రాధమ్మ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి వైఎస్ షర్మిళ వ్యక్తిగత సహాయకుడు రవీందర్‌రెడ్డి రూ.25వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పాలేరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండలాధ్యక్షుడు వైవీడీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాణోత్ ఉపేందర్, నాయకులు ఊడుగు సుధాకర్, చిట్యాల సైదిబాబు, బోయిన ఉపేందర్, శ్రీను, రమేష్, వీరన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: దళిత న్యాయవాద దంపతులపై దాడిని చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని పలువురు కోరారు. వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం అంబేడ్కర్ భవన్‌లో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుంతేటి వీరభద్రం, లింగాల రవికుమార్ అధ్యక్షతన రౌండ్ సమావేశంలో నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలరావు, సుగుణకర్, అల్లిక వెంకటేశ్వరావు, స్పర్శ భాస్కర్, లిక్కి కృష్ణారావు, వెంకటరమణ, అసద్, మనోహర్, భద్రూనాయక్, కిషన్‌నాయక్, విజయకుమార్, నజీమా, రాంబాబు, అజయ్, వెంకటేశ్వర్లు, సంజీవరావు, నాగభూషణం, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

నిన్న కళకళ.. నేడు వెలవెల



సభా వేదిక నుంచి సామగ్రిని తరలిస్తున్న దృశ్యం



ఫ్లెక్సీలు తీసేయడంతో మిగిలిన స్టాండ్



సభా ప్రాంగణానికి వేసిన తాత్కాలిక రహదారి

వారం రోజులుగా నిత్యం ప్రజాప్రతినిధులు, అధికారుల రాకపోకలు.. ఇక బుధవారం కలెక్టరేట్ ప్రారంభోత్సవం, బీఆర్ఎస్ సభకు హాజరైన ప్రముఖులు, పార్టీ శ్రేణులతో కళకళలాడిన రఘునాథపాలెం మండలం వీ.వీ.పాలెంలోని కలెక్టరేట్, ఆ పక్కనే ఉన్న సభా ప్రాంగణం గురువారం బోసిపోయింది. సీఎంల పర్యటన ముగియగానే సభ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన సంస్థ నిర్వాహకులు వేదిక, ఫ్లెక్సీలను తొలగించేశారు. ఇక గురువారం ఉదయం చూస్తే ఎక్కడికక్కడ పడేసిన ఖాళీ నీళ్ల బాటిళ్లు, విస్తరాకులు కుప్పలుగా దర్శనమిచ్చాయి. కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులు చెత్తను పోగేసి ట్రాక్టర్లలో తరలించే పనులు చేపట్టారు.

\- రఘునాథపాలెం

'కంటి వెలుగు' దేశానికే ఆదర్శం..



కూసుమంచి: కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి



నేలకొండపల్లి: బోదులబండలో పరిశీలిస్తున్న అడిషనల్ డైరెక్టర్ రవీంద్రనాయక్



ఖమ్మంరూరల్: కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ



రఘునాథపాలెం: జింకలతండాలో..



తిరుమలాయపాలెం: జోగులపాడులో..

కూసుమంచి: కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి, అగ్రహారం గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. లక్ష్యసాధన దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మెడికల్ ఆఫీసర్ కిషోర్, సర్పంచ్‌లు ధనమ్మ, ఆంజనేయులు, ఎంపీటీసీ సభ్యురాలు దోమల సంతోషం తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని ఎం.వెంకటాయపాలెంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ బెల్లం ఉమ ప్రారంభించారు. జెడ్పీటీసీ ఏ.వరప్రసాద్, సర్పంచ్ సంధ్యారాణి, ఎంపీటీసీ నంద్ర ప్రసాద్, శ్రీదేవి, దొండేటి సత్యం, వెంకన్న పాల్గొన్నారు.

నేలకొండపల్లి: అంధత్వాన్ని నివారించటమే ప్రభుత్వ సంకల్పమని జెడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్య, ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్.రవీంద్రనాయక్, పీవో డాక్టర్ సైదులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కొండపల్లి శ్రీరామ్, ఎంపీపీ వజ్జా రమ్య, ఎంపీడీఓ కె.జమలారెడ్డి, ఎంపీఓ శివ, సర్పంచ్ రాయపూడి నవీన్, ఐకేపీ ఏపీఎం అశోక్‌రాణి, వైద్యులు, సర్పంచ్ అనురాధ, వైద్యులు గీత పాల్గొన్నారు.

కామేపల్లి(కారేపల్లి): రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీ సీఈఓ వీవీ అప్పారావు మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో ప్రారంభించారు. జెడ్పీటీసీ బాణోతు వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్, ఎంపీడీఓ పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీఓ జీవీ సత్యనారాయణ, మెడికల్ ఆఫీసర్ నెల్లూరి చందన, సర్పంచ్ జాటోతు లూసి, సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబరం, హెచ్ఈఓ దూప్‌సింగ్ పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మండలంలోని జింకల తండా గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని జెడ్పీటీసీ మాలోతు ప్రియాంక ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ విజయ, ఎంపీడీఓ రామకృష్ణ, సర్పంచ్ మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని జోగులపాడు గ్రామంలో రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ఎంపీపీ బోడ మంగీలాల్, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ ప్రారంభించారు. మండల స్పెషల్ ఆఫీసర్ జెడిఎ విజయనిర్మల, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ ఎంపీడీఓ జయరాం, వైద్యాధికారులు రామారావు, వసుంధర, సర్పంచ్లు లింగన్న, ఎంపీటీసీ అంబేడ్కర్ ఏఎన్ఎం నాగమణి పాల్గొన్నారు.

ఖమ్మం వైద్యవిభాగం: నగరంలోని 21వ డివిజన్‌లో కార్పొరేటర్ ఆళ్ల నిరీషారెడ్డి ప్రారంభించారు. డాక్టర్ నేహదియా తుబుసం తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం వైద్యవిభాగం: 21వ డివిజన్‌లో..



కామేపల్లి(కారేపల్లి): ముచ్చర్లలో జెడ్పీ సీఈఓ వివి అప్పారావు..